జాతీయ తెలుగు దినపత్రిక
ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం ప్రజల కోసం
మహబూబాబాద్
సోమవారం 27-4-2026 పేజీలు : 8

## ఘనంగా వాసవి జయంతి ఉత్సవాలు



2 లో..



# ఇందిరమ్మ ఇళ్లపై ఫోకస్



మహబూబాబాద్, ఏప్రిల్ 26 :
డబుల్ బెడ్‌రూం ఇళ్ల పథకం ముందుకు సాగక ప్రజల్లో నెలకొన్న తీవ్ర అసంతృప్తిని గమనించిన కాంగ్రెస్ ప్రభుత్వం ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలపై స్పెషల్ ఫోకస్ పెట్టింది. రాష్ట్రంలో అమలు చేస్తున్న ప్రజాపాలన-ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణ పూర్తయ్యే సరికి జిల్లాలో 3,318 ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణ పనులను పూర్తి చేసి గృహప్రవేశాలు జరిపించాలని లక్ష్యంగా పెట్టుకున్నది. ఈ నెలాఖరు వరకు 1,659 ఇళ్లను పూర్తి చేయాలని అధికారులను ఆదేశించింది. ఈ నెల 23 వరకు ఇప్పటికే కొన్ని ఇళ్ల నిర్మాణ పనులు పూర్తయ్యాయి. పనులు వేగవంతంగా జరిగేందుకు డబ్బు చెల్లింపును వేగవంతం చేయడమే కాకుండా నిర్మాణాల విషయంలో కొంత సడలింపు ఇచ్చి డబ్బు చెల్లిస్తున్నది.

ప్రజా పాలన కార్యక్రమంలో జిల్లా వ్యాప్తంగా ఇందిరమ్మ ఇళ్ల కోసం చాలా దరఖాస్తులు వచ్చాయి. ఇందులో ఇళ్ల స్థలాలు ఉండి పక్కా ఇళ్లు లేని వారు చేసుకున్న దరఖాస్తులను ఎల్-1లో పొందుపరిచారు. ఈ విభాగం కింద మరి కొన్ని దరఖాస్తులు వచ్చాయి. పక్కా ఇళ్లు, ఇంటి స్థలం కూడా లేని వారిని ఎల్-2 జాబితాగా పేర్కొన్నారు. అలాంటి ఆరి దరఖాస్తులు వచ్చాయి. ఈ దరఖాస్తుల్లో కొంత మందిని లబ్ధిదారులుగా ఎంపిక చేశారు. ఇళ్ల స్థలం ఉండి పక్కా ఇళ్లు లేని వారికి తొలివిడతలో మంజూరు లభించింది.

## సీతక్కను కలిసిన మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు



**బయ్యారం ఏప్రిల్ 25 ప్రజా జ్యోతి:** మహబూబాబాద్ జిల్లా బయ్యారం మండలం కాంగ్రెస్ పార్టీ పరిస్థితులని వివరస్తూ కాంగ్రెస్ పార్టీ కష్ట కాలంలో పని చేసిన వారిని ఇబ్బందులకి గురి చేస్తున్నారు కాంగ్రెస్ పార్టీకోసం కష్ట పడి పార్టీ అధికారంలోకి రావాలని కోరుకున్న వాళ్ళం పార్టీ అధికారంలోకి వచ్చాక

మిగతా 2లో...

## ప్రమాదవశత్తు 15 ఎకరాల మొక్కజొన్న పంట దగ్ధం

**కేసముద్రం,ఏప్రిల్ 26(ప్రజాజ్యోతి):**
మహబూబాబాద్ జిల్లా కేసముద్రం మండలం తాళ్లపూసపల్లి గ్రామంలో విద్యుత్ షార్ట్ సర్క్యూట్ తో మంటలు వ్యాపించి గ్రామానికి చెందిన 15 ఎకరాల మొక్కజొన్న పంట దగ్ధం గ్రామానికి చెందిన రైతులు దొంతరబోయిన కొమురయ్యకు మూడుఎకరాలు,దొంతరాబోయిన సురేష్ రెండు,దొంతరబోయిన ఐలయ్య మూడు ఎకరాలు, జక్కుల కట్టమల్లుకు మూడు ఎకరాలు,పుణ్యపుర్తి ఐలయ్య చెందిన నాలుగు ఎకరాలు పూర్తిస్థాయిలో...

మిగతా 2లో...



# మరిపెడలో జనగణన 2027 స్వీయ గణన కార్యక్రమానికి శ్రీకారం




**మరిపెడ,ఏప్రిల్26(ప్రజాజ్యోతి):**
మరిపెడ మున్సిపల్ కార్యాలయంలో ఆదివారం భారత జనగణన 2027 తెలంగాణలో జనాభా లెక్కలు స్వీయ గణన కార్యక్రమాన్ని ఘనంగా ప్రారంభించారు.ఈ కార్యక్రమానికి పట్టణ చైర్పర్సన్ వీసారపు ప్రగతి శ్రీపాల్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభోత్సవం నిర్వహించారు.ఈసందర్భంగాఆమెమాట్లాడుతూ..జనగణన ప్రక్రియ దేశ అభివృద్ధికి కీలకమని,ప్రతి ఒక్కరు స్వీయ గణనలో చురుకుగా పాల్గొని సరైన సమాచారం అందించాలని సూచించారు.ప్రభుత్వం చేపడుతున్న ఈ కార్యక్రమం ద్వారా సమగ్ర డేటా సేకరణ జరిగి,ప్రజల అవసరాలకు అనుగుణంగా పథకాలు అమలు చేయడానికి దోహదపడుతుందని తెలిపారు.ఈకార్యక్రమంలో వైస్ చైర్పర్సన్ కాలం సునీత రవీందర్ రెడ్డి,కౌన్సిలర్లు మెరుగు రాము,మాండన్ కాంతమ్మ కరణ్ సింగ్, గుగులోత్ నీలా లచ్చిరాం,తిరుపతి, జియో రమేష్,పానుగోతు రాములు, బేబీ రవి,మున్సిపల్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.ద

# ఘనంగా వాసవి జయంతి ఉత్సవాలు





**కేసముద్రం,ఏప్రిల్ 26(ప్రజాజ్యోతి):**
కేసముద్రం స్థానిక శ్రీ సీతారామ మందిరము లో మండల ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో 47వ వార్షిక శ్రీ వాసవి మాత జయంతి ఉత్సవాలు ఆలయ కమిటి బాధ్యులు బిజ్జాల ప్రభాకర్ జ్యోతి ప్రజ్వలన చేసిప్రారంభించారు. కేసముద్రం మండల ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు తొనుపునూరి వెంకటేశ్వర్లు (గిరిగిరి) పతాక ఆవిష్కరణ చేయడం జరిగింది.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం అధికారికంగా ఉత్సవాన్ని నిర్వహించడం ఆర్యవైశ్యులందకి చాలా గర్వకారణమని తెలిపారు . ఈ గుర్తింపు కు కారణమైన ముఖ్యమంత్రి శ్రీ రేవంత్ రెడ్డి కి,మన ప్రాంత అభివృద్ధి ప్రదాత ఎంపీ వేం నరేందర్ రెడ్డి కి కృతజ్ఞతలు తెలియజేశారు.అనంతరం నిర్వహించినసామూహిక కుంకుమార్చన కార్యక్రమంలో మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. అమ్మవారి జయింతి పురస్కరించుకుని విశేష పూజా కార్యక్రమాలు నిర్వహించారు.ఈ కార్యక్రమంలో ఎస్ ఆర్ ఆర్ మిత్రమండలి అధ్యక్షులు మంచన శ్రీనివాస్,వోలం బుచ్చిలింగం,వోలం గోవర్ధన గిరి,మాడిశెట్టి మోహన్ రావు శ్రీ వాసవి మిత్రమండలి బాధ్యులు మదూరి దినేష్ , వోమ సంతోష్, బచ్చులక్ష్మినారాయణ, పలువురు ఆర్యవైశ్య ప్రముఖులు పాల్గొన్నారు.

# వైభవంగా వీరబ్రహ్మేంద్రస్వామి ఆరాధనోత్సవాలు




**నర్సింహులపేట,ఏప్రిల్26(ప్రజా జ్యోతి ):**
మండల కేంద్రంలోని విశ్వబ్రాహ్మణ సంఘం ఆధ్వర్యంలో శ్రీ పోతులూరి వీరబ్రహ్మేంద్రస్వామి 333వ ఆరాధనోత్సవాలను ఆదివారం ఘనంగా నిర్వహించారు.అర్చకులు రాగి యాకేంద్ర చార్యుల ఆధ్వర్యంలో స్వామివారికి గణపతి పూజ,స్వస్తి పుణ్యాహవాచనం, మండపా రాధన,పూజా కార్యక్రమాలు నిర్వహించారు.ఈ కార్యక్రమంలో విశ్వబ్రాహ్మణ సంఘం సభ్యులు దక్షిణామూర్తి,నాగేశ్వర చారి,సోమ నరసయ్య చారి,రామచంద్రయ్య, బ్రహ్మచారి, రాజు,ప్రసాద్,విశ్వనాథం శేషు కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# పంచాయతీ రాజ్ శాఖ మంత్రివర్యులు సీతక్కను కలిసిన మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు



**బయ్యారం ఏప్రిల్ 25 ప్రజా జ్యోతి:**
మహబూబాబాద్ జిల్లా బయ్యారం మండలం కాంగ్రెస్ పార్టీ పరిస్థితులని వివరస్తూ కాంగ్రెస్ పార్టీ కష్ట కాలంలో పని చేసిన వారిని ఇబ్బందులకి గురి చేస్తున్నారు కాంగ్రెస్ పార్టీకోసం కష్ట పడి పార్టీ అధికారంలోకి రావాలని కోరుకున్న వాళ్ళం పార్టీ అధికారంలోకి వచ్చాక నిజమైన కాంగ్రెస్ వాళ్లను అడుగుగునా అవమానాలు,అవహేళనలకు గురి చేస్తున్నారు కాంగ్రెస్ పార్టీని దశాబ్ద కాలం పైగా నమ్ముకున్న పాపానికి మాకు మీరిచ్చే బహుమనం ఇదేనా అని వాపోయారు. స్పందించిన మంత్రివర్యులు సీతక్క మీ ఇంచార్జ్ మినిష్టర్ దృష్టికి, తీసుకెళ్తానని మీరు ఎలాంటి ఆందోళన చెందవద్దు అని తెలియజేశారు. ఈ కార్యక్రమం లో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కంబాల ముసలయ్య, బయ్యారం మాజీ ఎంపీపీ, మాజీ రాష్ట్ర టీపీసీసీ ఆర్గనైజింగ్ సెక్రటరీ గుగులోత్ కిషన్ నాయక్, బయ్యారం పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు నాయిని శ్రీనివాస్ రెడ్డి, నందగిరి భద్రయ్య, కాచనపల్లి గ్రామశాఖ అధ్యక్షులు పస్తం రవి, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# అగ్ని ప్రమాదంతో రైతులు మక్క పంట దగ్ధం

## రైతుల్లో ఆందోళన

## విద్యుత్ శాక్ తో ప్రమాదం కాలేదు : డి ఈ కోటేశ్వరరావు



**బయ్యారం ఏప్రిల్ 25 ప్రజా జ్యోతి:**
మహబూబాబాద్ జిల్లా బయ్యారం , మండలంలోని కొత్తగూడెం గ్రామంలో భారీ అగ్ని ప్రమాదం శనివారం రాత్రి చోటుచేసుకుంది. ఈ ప్రమాదంలో సుమారు 2 ఎకరాల మొక్కజొన్న పంట పూర్తిగా కాలిపోయినట్లు.గ్రామస్థుల తెలిపారు, రాత్రి సమయం కావడంతో విద్యుత్ షాక్ నా,లేక ఎవరైనా కావాలని నిప్పు పెట్టారా..అనే మిస్టరీతో అగ్ని ప్రమాదం చోటు చేసుకున్నట్లు అనుమానాలు ఉన్నాయి.. ప్రమాద సమయంలో రైతులు ఎవరు అక్కడ లేకపోవడం.. ఇతర కారణాలతో పొలాల్లో మంటలు చెలరేగి, గాలి వేగంగా ఉండటంతో ఎండిన మక్క పంట అగ్ని వేగంగా వ్యాపించి పూర్తి గా దగ్ధమైనట్లు తెలిసింది. గ్రామస్తులు ఫైర్ స్టేషన్ కి ఫోన్ చేయడంతో హుటాహుటిన ఫైర్ సిబ్బంది సంఘటనా స్థలానికి చేరుకున్నారు.గ్రామస్తులు కూడా పెద్ద సంఖ్యలో సహాయక చర్యల్లో పాల్గొన్నారు.గంటల తరబడి శ్రమించి మంటలను అదుపులోకి తెచ్చేందుకు ప్రయత్నించారు.అయినప్పటికీ కొన్ని ప్రాంతాల్లో మంటలు ఇంకా కొనసాగాయని సమాచారం.రైతుల బోర్లు పైపులు సాగు పరికరాలు కాలిపోవడంతో రైతులకు భారీ ఆర్థిక నష్టం జరిగినట్లు తెలిసింది.ప్రమాదం ఘటనలో మొక్కజొన్న పంట 2 ఎకరాల కొద్దీ అగ్నికి ఆహుతి అయిందని సమాచారం రైతులు దారావత్ హరిలాల్. ఈసం శ్రీకాంత్. రూప్ సింగ్. దేవుసింగ్.రాజు.అంజయ్య. రాంబాబు. ఆవేదన చెందుతున్నారు.పంట పూర్తిగా కాలిపోవడంతో రైతులు తీవ్ర ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. రైతుల డిమాండ్ప్రభుత్వం వెంటనే స్పందించి నష్టాన్ని అంచనా వేయాలి.నష్టపరిహారం అందించాలని రైతులు కోరుతున్నారు. విద్యుత్ షాక్ ప్రమాదం కానే కాదు డీఈ కోటేశ్వరరావు. దీనిపై విద్యుత్ శాఖ డి కోటేశ్వరరావు, ఏ డి ఏ రమేష్,ఏఈ సందీప్ ఏడీఏలు సంఘటన ప్రాంతాన్ని ఆదివారం సందర్శించారు. సంఘటన ప్రాంతంలో విద్యుత్ వైర్లు లేవని, ఆ సమయములో వ్యవసాయ కరెంటు ఉండదని, ఎవరో కావాలని ఖాళీ అయిన కంకులు లేని మొక్కజొన్న చొప్పకు నిప్పు పెట్టడంతో పక్క రైతులు మక్కల కంకుల రాశులు ఒకటి, రెండు రైతుల పంటలు ప్రమాదానికి గురైనట్లు విద్యుత్ శాఖ డిఈ తెలిపారు. కావాలని విద్యుత్ శాఖ పై లేనిపోని ఆరోపణలు చేయటం సరికాదని హితవుపలికారు.

# ప్రమాదవశత్తు 15 ఎకరాల మొక్కజొన్న పంట దగ్ధం





తొమ్మిది లక్షల విలువైన మొక్కజొన్న పంటను దగ్ధం అయ్యిందని చేతికి అందించిన పంట ప్రమాదం జరిగి కాలిపోవడంతో ప్రభుత్వం నష్టపోయిన రైతులను ఆదుకోవాలని కన్నీటి పర్యంతరమయ్యారు.



**కేసముద్రం,ఏప్రిల్ 26(ప్రజాజ్యోతి):** మహబూబాబాద్ జిల్లా కేసముద్రం మండలం తాళ్లపూసపల్లి గ్రామంలో విద్యుత్ షార్ట్ సర్క్యూట్ తో మంటలు వ్యాపించి గ్రామానికి చెందిన 15 ఎకరాల మొక్కజొన్న పంట దగ్ధం గ్రామానికి చెందిన రైతులు దొంతరబోయిన కొమురయ్యకు మూడుఎకరాలు,దొంతరాబోయిన సురేష్ రెండు,దొంతరబోయిన ఐలయ్య మూడు ఎకరాలు, జక్కుల కట్టమల్లుకు మూడు ఎకరాలు,పుణ్యపుర్తి ఐలయ్య చెందిన నాలుగు ఎకరాలు పూర్తిస్థాయిలో మొక్కజొన్న పంట దగ్ధం..రైతులు ప్రాణాలకు తెగించి మంటలు ఆర్పే ప్రయత్నం చేస్తుండగా, సమాచారం అందుకున్న అగ్నిమాపక సిబ్బంది హుటాహుటిన సంఘటన స్థలానికి చేరుకొని మంటలను ఆర్పడం జరిగిందని రైతులు తెలిపారు.కానీ అప్పటికే పదిహేను ఎకరాలలో సుమారుగా

# ఘనంగా వీరబ్రహ్మేంద్రస్వామి ఆరాధన మహోత్సవం



**తొర్రూరు, ఏప్రిల్ 26 ( ప్రజా జ్యోతి ):** తొర్రూర్ డివిజన్ కేంద్రంలోని చారిత్రక స్థల ప్రాశస్త్యం కలిగిన స్థానిక పాటిమీద శ్రీమాతా గోవింద మాంబ సమేత వీరబ్రహ్మేంద్ర స్వాముల వారి దేవాలయంలో ఆదివారం వైశాఖ శుద్ధ దశమి , శ్రీ జగద్గురు శ్రీమద్విరాట్ పోతులూరి వీరబ్రహ్మేంద్ర స్వాముల వారు సజీవ సమాధి నిష్ట వహించిన సుదినం కావున స్వామివారికి 333 వ ఆరాధన గురు పూజ మహోత్సవ పూజా కార్యక్రమాలు అత్యంత ఘనంగా, సంప్రదాయబద్ధంగా, కన్నులపండువగా నిర్వహించారు.ఈ కార్యక్రమాలలో శ్రీ వీరబ్రహ్మేంద్ర స్వాముల వారి దేవాలయ ప్రధాన అర్చకులు బ్రహ్మశ్రీ రామగిరి విక్రమ్ శర్మ ,రాగి భాస్కరాచార్యులు సుప్రభాత సేవతో మొదలుకొని మూల విరాట్ లకు పంచామృత అభిషేకములు గణాధిపతి పూజ పుణ్యాహవాచనము బ్రహ్మాది దేవతల ఆవాహనము శ్రీ వీరబ్రహ్మేంద్ర స్వాముల వారికి అష్టోత్తర శతనామ పుష్ప పూజ సరస్వతీ అమ్మవారికి అష్టోత్తర శతనామా పుష్ప పూజలు అనంతరం మహా నివేదన మంత్రపుష్ప తీర్థ ప్రసాద వితరణ శ్రీ వీరబ్రహ్మేంద్ర స్వాముల మాల ధారణ దీక్ష స్వాములకు ఇరుముడి కార్యక్రమము ఇత్యాది కార్యక్రమాలు ఘనంగా నిర్వహించినారు ఈ కార్యక్రమంలో మాతశ్రీ గోవిందమాంబదేవి సమేత శ్రీశ్రీశ్రీ జగద్గురు శ్రీమద్విరాట్ పోతులూరి వీరబ్రహ్మేంద్ర స్వాముల వారి ఆలయ నిర్వహణ శాశ్వత నిధి కమిటీ అధ్యక్షులు కల్లూరి నాగేంద్ర చారి, ప్రధాన కార్యదర్శి తంగళ్ళపల్లి పూర్ణాచారి, కోశాధికారి అలుగోజు చంద్రశేఖరచారి ,ఉపాధ్యక్షులు బోగోజు సదానంద చారి, పబ్బోజు వెంకటాచారి, సహాయ కార్యదర్శులు అబ్బనపురి పూర్ణాచారీ , రాగి శ్రీనివాసచారి ,గజ్జెల వెంకటేశ్వర్లు ఆలయ మహిళ ఉత్సవ కమిటీ సభ్యులు ఇటికేల విజయలక్ష్మి, సిరికొండ సరస్వతి ,కల్లూరి కళావతి, శాశ్వత నిధి సభ్యులు కల్లూరి యాదగిరి, రుద్రోజు రవికాంత్ , చేన్నోజు జీవన్ కుమార్ ,రుద్రోజు వీరబ్రహ్మచారి, ఇటికేల అశోకచారి, ఆక్కెర సుధాకరచారి ,కత్రోజు సతీష్ రాజ్యలక్ష్మి, కేశోజు శోభారాణి, భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# కొన్ని ఏళ్లు గడుస్తున్నా తీరని కష్టాలు గుడ్డి కన్నా మెల్ల అన్నట్టు ఉన్న రోడ్డును తవ్వి కష్టాలు పాలు చేసిన నాయకుల లేక కాంట్రాక్టర్ల ఎవరు బాధ్యులు

**కల్హే ర్. 26.ఏప్రిల్. ప్రజా జ్యోతి:** సంగారెడ్డి జిల్లాలోని మండల కేంద్రమైన కల్హేర్ మండల కేంద్రం నుంచి జిల్లా సరిహద్దు. కామారెడ్డి జిల్లాలోని పిట్లం వరకు గత కొన్ని సంవత్సరాల నుంచి కేవలం పత్రికలకు ప్రకటనలు మాత్రమే అందిస్తున్న ఆనాటి టిఆర్ఎస్ పాలకులు నేటికీ కళవిహీనమైై ఎన్నో ప్రమాదాలకు గురై మరమ్మతకు నోచని ఎన్నోసార్లు ఇక్కడి ప్రజలు ప్రజా నాయకులకు మరియు ప్రభుత్వ అధికారులకు విన్నవించిన నిమ్మకు నీరెత్తినట్లే కష్టాలు కడతేరలేదు కారణం ఎవరు ప్రజల అనుభవిస్తున్న వారా! మాట ఇచ్చి తప్పుతున్న ప్రజానాయకులా! లేక పనులు చేపడతామని వెనుకకు మరలుతున్న కాంట్రాక్టర్లా! కారణం ఎవరు! కష్టాలు కేవలం అనుభవిస్తున్న వారు ప్రజలు." మహారాజా వరకు ఉన్న ప్రధాన రహదారి ప్రస్తుతం నరకప్రాయంగా మారింది. రోడ్డు నిర్మాణం కోసం ఏళ్ళ క్రితం కంకర వేసి వదిలేయడంతో ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. రోడ్డు మరమ్మతుల కోసం కంకర వేసి సంవత్సరాలు గడుస్తున్నా, తారు రోడ్డు వేయడంలో అధికారులు, కాంట్రాక్టర్లు నిర్లక్ష్యం వహిస్తున్నారని స్థానికులు మండిపడుతున్నారు. కావున సరిహద్దు గ్రామ వాళ్ళు ఈ మూల స్తంభమైన మండల కేంద్రం నుంచి రోడ్డు మరమ్మత్తులు వేణువెంటనే ప్రజా సౌకర్యం కలిగించాలని ప్రజలు సవినయముగా రెండు జిల్లాలను సరిహద్దు నాయకులకు కోరుచున్నారు.

# డీజిల్ కొరతపై సీపీఐ ఆందోళన



**మరిపెడ,ఏప్రిల్26(ప్రజాజ్యోతి):** మరిపెడ మండల కేంద్రంలో డీజిల్ కొరత తీవ్రరూపం దాల్చింది.స్థానిక పెట్రోల్ బంకుల్లో డీజిల్ అందుబాటులోలేక ప్రజలు,రైతులు, వాహనదారులు గంటల తరబడి వేచి చూడా ల్సిన పరిస్థితి నెలకొంది.ఈ పరిస్థితిపై సీపీఐ జిల్లా సమితి నాయకులు ఎం.డి. అబ్దుల్ రషీద్ తీవ్ర ఆందోళన వ్యక్తం చేశారు.డీజిల్ కొరత కారణంగా ట్రాక్టర్లు, ఆటోలు నిలిచిపోతుండగా వ్యవసాయ పనులుతీవ్రంగాప్రభావితమవుతున్నాయి.సాగు పనులకు అవసరమైన యంత్రాలను వినియోగించలేక రైతులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఇప్పటికే పెరిగిన ఖర్చులతో ఇబ్బంది పడుతున్న రైతాంగం ఈ కొరతతో మరింత నష్టాల్లోకి నెట్టబడుతున్నట్లు రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.ఈ సందర్భంగా అబ్దుల్ రషీద్ మాట్లాడుతూ సంబంధిత అధికారులు తక్షణమే స్పందించి పట్టణంలోని పెట్రోల్ బంకుల్లో తగినంత డీజిల్ నిల్వలు అందుబాటులో ఉంచాలని డిమాండ్ చేశారు. కృత్రిమ కొరత సృష్టించే వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని కోరారు. ప్రజలకు ఇబ్బందులు కలగకుండా ప్రభుత్వం వెంటనే చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు.డీజిల్ కొరత ప్రభావం రవాణా రంగంపైనా తీవ్రంగా పడుతోంది.సరుకు రవాణా ఆలస్యమవడంతో వ్యాపార కార్యకలాపాలు దెబ్బతింటున్నాయి. గ్రామీణ ప్రాంతాల ప్రజలు ప్రయాణాల్లో ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. సమస్యను అధికారులు పట్టించుకోకపోతే ప్రజా జీవనం మరింత అస్తవ్యస్తం అయ్యే ప్రమాదం ఉందని సీపీఐ హెచ్చరించింది.

# మహబూబాబాద్ జిల్లా పోటో రైటప్01,బాధ్యతలు స్వీకరిస్తున్న ఎస్ఐ వెంకన్న

## నూతన ఎస్ఐగా వెంకన్న బాధ్యతల స్వీకరణ



**నర్సింహులపేట,ఏప్రిల్26(ప్రజాజ్యోతి):** మహబూబాబాద్ జిల్లా నర్సింహులపేట మండల ఎస్ఐగా బానోత్ వెంకన్న ఆదివారం బాధ్యతలు స్వీకరించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. మండలంలో శాంతిభద్రతల పరిరక్షణకు కృషి చేస్తామని,అసాంఘిక కార్యక్రమాలు అక్రమ ఇసుక రవాణా,గంజాయి,నల్ల బెల్లం తదితర వాటిపై ప్రత్యేక దృష్టి సారిస్తామన్నారు.పోలీస్ సిబ్బంది నూతన ఎస్ఐ కి శుభాకాంక్షలు తెలిపారు.ఇక్కడ పనిచేసిన ఎస్ఐ మాలోత్ సురేష్ జిల్లా పోలీస్ కార్యాలయానికి బదిలీపై వెళ్లారు.

# వేసవి క్రీడా శిబిరాల నిర్వహణ అభినందనీయం

## ఎస్ఐ మాలోత్ సురేష్

**నర్సింహులపేట,ఏప్రిల్ 26(ప్రజా జ్యోతి ):** వేసవి ఉచిత క్రీడా శిబిరాల నిర్వహణ అభినందనీయమని మహబూబాబాద్ జిల్లా నర్సింహులపేట ఎస్ఐ మాలోత్ సురేష్ అన్నారు.ఆదివారం మండలంలోని జయపురం గ్రామంలో ఉచిత వాలీబాల్ వేసవి శిక్షణ శిబిరాన్ని దాతలు వంగాల ప్రవీణ్ రెడ్డి,విశ్రాంత వ్యాయామ ఉపాధ్యాయుడు,కోచ్ నెలకుర్తి వీరారెడ్డి ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న క్రీడలను ఎస్ఐ మాలోత్ సురేష్ ప్రారంభించారు.ఈ కార్యక్రమానికి ఆయన ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడుతూ.. విద్యార్థులకు వేసవి సెలవులు వచ్చాయంటే డిజిటల్ ఉపకరణాలతోనే ఎక్కువ కాలం వెలదీస్తారని వాటికి బదులుగా ఆటలతో శిక్షణ తీసుకుంటే శారీరక ఆరోగ్యం పెరగడంతో పాటు ఆటల్లోనూ రాణిస్తారని,విద్యార్థుల తల్లిదండ్రులు ఉచిత శిక్షణ శిబిరాల్లో చేర్పి ఆటల్లో శిక్షణ ఇస్తే పిల్లలు క్రీడల్లో ప్రతిభ చూపుతారని అన్నారు.ఈ శిక్షణ శిబిరాలను క్రీడాకారులు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.జయపురం అంటేనే క్రీడలకు పుట్టినిల్లని ఉచిత శిక్షణ శిబిరాల నిర్వాహకులను కోచ్ నెలకుర్తి వీరారెడ్డిని అభినందించారు.ఈ కార్యక్రమంలో నెలకుర్తి అశోక్ రెడ్డి,విశ్రాంత పోలీస్ ఉద్యోగి నెలకుర్తి కృష్ణారెడ్డి,గ్రామస్తులు రావుల శీను,నెలకుర్తి నరసింహారెడ్డి,పాఠశాల ఉపాధ్యాయులు వెంకన్న తదితరులు ఉన్నారు.

